మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## రోడ్లపైనే కల్లాలు..

# ప్రమాదానికి హేతువులు

**- గ్రామాల్లో రోడ్లపై వరికుప్పలు - నిరుపయోగమైన ప్రభుత్వ వేదికలు**

**భూత్పూర్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతుల సంక్షేమం, సౌకర్యాల కోసం చేపడుతున్న పలు కార్యక్రమాలు నిరుపయోగ మౌతున్నాయి. రైతుల కోసం రైతు వేదికలు, ధాన్యాలు ఆరబోసుకునేందుకు స్టేజీలు(వేదికలు) రైతులు వినియోగించుకోవడంలేదనే చెప్పాలి. గ్రామాల్లో పల్లెవెలుగు బస్సులు, ఆటోలు, జీపులు, ట్రాక్టర్లు వెళ్లేందుకు ఉద్ధేశించిన రోడ్లు రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు (ఎండబెట్టేందుకు) ఉపయోగించుకుంటున్నారని పలువురు పెదవి విరుస్తున్నారు. భూత్పూర్ మండలంలోని పలుగ్రామాల్లో రైతులు వరిధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రోడ్లపైనే కుప్పలు పోసి కల్లాలుగా వాడుతున్నారు. భూత్పూర్ మండలంలోని పాతమొల్గర గ్రామంలో కిలోమీటరు మేర వరికుప్పలే దర్శనమిస్తున్నాయి. దీని వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడి ప్రమాదాలకు ఆస్కారమేర్పడుతోందన్న విమర్శలు బాహాటంగా వినవస్తున్నాయి. ఇకనైన సంబంధిత వ్యవసాయాధికారులు, విస్తరణాధికారులు గ్రామల్లో విస్తృతంగా పర్యటించి రోడ్లపై వరిధాన్యాన్ని ఆరబోసే రైతుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరమెంతైనా ఉంది.


పాతమొల్గర గ్రామంలోని ఘనపూర్ ఆర్‌అండ్‌బి రోడ్‌పై రైతులు పోసిన వరికుప్పలు

## భూ భారతితో

# భూ సమస్యలకు చెక్ :ఎమ్మెల్యే


భూ భారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఇతర నాయకులు

**రాజాపూర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిందని ఈ పోర్టల్‌లో పది మాడ్యూల్స్ ఉన్నాయని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలోని జేకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. హారిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ఇతరాల పేరిట ప్రత్యేక మాడ్యూల్స్‌ను రూపొందించినట్టు తెలిపారు. తెలంగాణ రాజముద్ర, తెలంగాణ రైసింగ్ లోగోలు, ప్రతి మాడ్యుల్లో ప్రత్యేకంగా రూపొందించిన తెలంగాణ తల్లితో కూడిన లోగోను పొందుపరిచారన్నారు. నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద భూభారతి పోర్టల్ జూన్ 2వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, మండల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను

# ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**


ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం రెడ్ క్రాస్ ద్వారా రూపొందించిన యాంటీ డ్రగ్స్ అవగాహన గోడ పత్రికను అదనపు కలెక్టర్, వైద్య అధికారులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ విజయేందిర బోయి

**బాలానగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని (సిహెచ్‌సి) జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడి, వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపికి ఎంత మంది రోగులు వస్తున్నారు. ఏ సమస్యలతో వస్తున్నారో డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందులు సరిపడా ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు.


ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి

## అకాల వర్షంతో అన్నదాతలకు

# అపార నష్టం

**నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి ఎమ్మెల్యే డిమాండ్**

**మామిడి తోటను, వరి ధాన్యము , కల్లాలను పరిశీలించిన ఎమ్మెల్యే**


ధాన్యమును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** ఆదివారం సాయంకాలం గద్వాల నియోజకవర్గంలో అకాల వర్షం కారణంగా మామిడి తోటలు, వరి వడ్లు, వివిధ గ్రామాలలో మూగ జీవాలు పిడుగుల కు మరణించడం జరిగింది. సోమవారం గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో అకాల వర్షం కారణంగా రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరగడంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పర్యటించి రైతుల యొక్క మామిడి తోటకు వెళ్లి తోట లో పరిశీలించారు. అదేవిధంగా వరి కల్లాలను వానకు తడిసిన వరి ధాన్యము ను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతర ధరూర్ మండల కేంద్రము వరి ధాన్యము కొనుగోలు సెంటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సందర్శించి ధాన్యమును పరిశీలించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రం దగ్గర రైతులతో మాట్లాడి వారి సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గన్ని బ్యాగుల సమస్యలతో రైతుల ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి రైతులకు అలాంటి ఇబ్బంది లేకుండా గన్ని బ్యాగులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా గద్వాల నియోజకవర్గం లోని పలు గ్రామాలలో రైతులు వరి ధాన్యమును వర్షానికి తడిసీ పోయాయి. సంవత్సరం నుండి వేసిన మామిడి తోటలు కూడా మామిడి కాయలు రాలిపోవడం తో రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందన్నారు. దాదాపుగా 25 లక్షల వరకు రైతులకు నష్టం రావడంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఏ గ్రామాలలో రైతులు నష్టపోయిన సంబంధిత అధికారులతో పూర్తి నివేదికను తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లగా రైతులు మామిడి తోటలు పెట్టి పండ్లు పండించడం జరుగుతుందన్నారు. సరిగ్గా మామిడి తోట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం కారణంగా చేతికొచ్చిన పంట మొత్తం నాశనం - మిగతా3లో..


మామిడి కాయలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

**- ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తున్నాం.. - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**వెల్దండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాట ఇచ్చి మరిచింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మరువని ప్రభుత్వమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని రైతు భవనంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తహసీల్దార్ కార్తీక్ కుమార్ అధ్యక్షతన 31 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు, అదేవిధంగా 15 మందికి సీఎం రిలీఫ్ పండు చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాట ఇచ్చి రైతులకు రుణమాఫీ చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రైతును రుణ విముక్తిని చేయడానికి రూ.2లక్షల లోపు ఉన్న రుణాలను ఏకకాలంలో మాఫీ చేశారని, ఏ మొఖం పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి ప్రతినెల రూ.320 కోట్లు ఆర్టీసీకి కడుతుందని, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు పేదలకు సన్న బియ్యంతోపాటు ఎన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని, ఈ పథకాలన్ని బిఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు బిఆర్ఎస్ మాటలను తిప్పి కొట్టాలని సూచించారు. నియోజకవర్గంలో గుడిసెలు లేని ఇల్లు ఉండాలని గుడిసెలు ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, అర్హత లేని వారికి ఎవరికీ ఇండ్లు అందించకూడదని, అర్హులైన వారికే అందించాలన్నారు. నియోజకవర్గంలో 1089 కోట్లతో ఆర్‌అండ్‌బి రోడ్లు తీసుకొచ్చామని, ఇవే కాక పంచాయతీ రాజ్ ద్వారా తీసుకొస్తున్నామని వెల్దండ మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న భవనానికి నిధులు అందిస్తామని 30 పడకల హాస్పిటల్‌గా ఏర్పాటు చేసుకుందామని, ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని, తల్లిదండ్రులు పిల్లల చదువు కోసం ఖర్చుపెట్టి మంచిగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, నాయకులు పర్వత్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, కేశమల్ల కృష్ణ, చేర్క రాజశేఖర్, రమాకాంత్‌రెడ్డి, ఎర్ర శ్రీను ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, లక్ష్మయ్య, కృష్ణ ముదిరాజ్, రషీద్, శంకర్‌నాయక్, నరసింహ, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.


లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

## గ్రామీణ క్రీడాకారులకు

# మంచి రోజులు

- జెపిఎల్ సీజన్ 3 పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే యెన్నం
- మే 16 నుంచి 18 వరకు జరుగనున్న జెపిఎల్ టోర్నమెంట్


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వంలో గ్రామీణ క్రీడాకారులకు మంచి రోజులు వచ్చాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మే 16,17,18 తేదీల యందు మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జాంగ్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ ( జెపిఎల్) సీజన్3 జాంగ్ర కమ్యూనిటీ హాల్‌లో చెస్ చాంపియన్ షిప్ పోటీలను నిర్వహిస్తున్నారు. అందుకు సంబంధించిన పోస్టర్‌ను తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జెపిఎల్ సీజన్ 3 క్రికెట్, చెస్ చాంపియన్ షిప్ టోర్నమెంట్ గ్రామీణ క్రీడాకారులకు మంచి అవకాశం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రికెట్, చెస్ క్రీడాకారులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అచ్చుగట్ల అంజయ్య, సడ్డె పవన్ కుమార్, పి.అనిల్ కుమార్, చెన్న వీరయ్య, మద్దూరి రాఘవేందర్, సడ్డె శివ, పాల్గొన్నారు.

## భూ భారతి ద్వారా భూములకు

# శాశ్వత పరిష్కారం

**జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వెల్లడి**


జూరాల గ్రామంలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పక్కన కలెక్టర్ తదితరులు

**ఆత్మకూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చినటువంటి భూభారతి 2025 చట్టం ద్వారా భూములకు శాశ్వత పరిష్కారం లభించడం కానీ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి తదితరులు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామం లో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి భూభారతి చట్టం ద్వారా గత ప్రభుత్వంలో చేసిన తప్పులను సరిదిద్ది తీసుకొచ్చామని అంతేకాకుండా ధరణి పోర్టల్ ద్వారా అమాయక ప్రజల భూములను చిన్నాభిన్నం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని వారు వెల్లడించారు. నూతనంగా తెచ్చినటువంటి 2025 ఆర్ఓఆర్ చట్టం ప్రకారం భూములకు - మిగతా3లో..

## భూ సమస్యల పరిష్కారం

# కోసమే భూ భారతి

**కలెక్టర్ విజయేంద్ర బోయి**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**బాలానగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి తీసుకొచ్చిందని కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. బాలానగర్ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం మండలంలోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూ భారతి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిందని, భూ భారతి చట్టంలో పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యూటేషన్, పాసు పుస్తకాలలో భూమి పటం, భూ ఆధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వం భూధాన్, అసైన్డ్, ఎండోమెంట్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం ఉందన్నారు. ప్రస్తుతం -మిగతా3లో..

## గట్రేడ్ పల్లిలో తాగునీటి

# సమస్య తీర్చండి మహాప్రభో!

**నిలిచిన మిషన్ భగీరథ నీరు వ్యవసాయ బోర్లు దిక్కు**

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం గట్రేడ్ పల్లి గ్రామంలో గత మూడు రోజులగా మిషన్ భగీరథ నీరు రావడం లేదు. గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడింది. గ్రామంలో ఉన్న సోర్స్ బోరు సైతం కాలిపోయి మరమ్మతుకు నోచుకోవడం లేదు. వ్యవసాయ బోర్లు దిక్కయ్యాయి. తాగునీటి సమస్యతో గ్రామస్తులు సతమతమవుతున్న అధికారులకు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో వరి పొలాలు కోతలు పడడంతో వ్యవసాయ బోర్లను సైతం స్టార్ట్ చేయడం లేదని దీని కారణంగా మరింత సమస్య నెలకొందన్నారు. గ్రామానికి సమీపంలో వ్యవసాయ బోరు స్టార్ట్ చేస్తే చాలు ప్రజలంతా అక్కడ చేరుకొని తోపులాట మధ్య నీళ్ల తెచ్చుకోవలసిన పరిస్థితి నెలకొందన్నారు. అధికారం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సోర్సు బోర్ మరమత్తు చేయించి మిషన్ భగీరథ నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.


బోరు వద్ద గుమిగూడిన మహిళలు

# గ్రామాలలో తాగు నీటి కష్టాలు

**తగినంత తాగునీరు రాక బెంబేలెత్తుతున్న ప్రజలు**

**నవాబుపేట, ఏప్రిల్ ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాలకు గత రెండు మూడు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు ప్రజలకు సరిపోయినంత తాగునీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని ఎర్రసత్యం చౌరస్తా రెండు మూడు వార్డులలో తాగునీరు లేక అరకొరగా వచ్చే నీటితో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటు భూగర్భ జలాలు అడగంటడంతో బోర్లు వట్టిపోతున్నాయు. మిషన్ భగీరథ అధికారులను వివరణ కోరగా పై నుండి మోటర్లు అప్పుడప్పుడు ఆగిపోవడం వల్ల నీరు మండలానికి రావడంలేదని గత రెండు మూడు రోజులుగా ఇబ్బంది ఉందని త్వరలోనే సమస్యను తీర్చేలా అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు.


తాగునీటికి ఇబ్బంది పడుతున్న మహిళలు

## వచ్చిన ఫిర్యాదులు తక్షణమే పరిష్కారం చేయాలి

**ప్రజావాణికి 25 ఫిర్యాదులు, ఆర్డీఓ శ్రీనివాస్ రావు**

**గద్వాల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆర్డిఓ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఆర్డీఓతో



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

పాటు ఏఓ నరేందర్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీఓ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్ అవగాహన సదస్సు

**గద్వాల, ఎప్రిల్ 28 ప్రభాతవార్త :** రూరల్ అవేర్నెస్ సర్వీసెస్ సొసైటీ, రాస్ ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది కేస్ వర్కర్ స్వాతి, ఐటి సహాయకుడు జుబేర్ లు మేప్మా ఐకెపి పట్టణ స్థాయి సమాఖ్య టిఎల్ఎఫ్ సమావేశంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించబడుతున్న ప్రధాన 5 సేవలైన న్యాయ సహాయం, మానసిక, సామా



అవగాహన సదస్సులో పాల్గొన్న సఖి సెంటర్ సిబ్బంది

జిక పరామర్శ, వైద్య సహాయం, అత్యవసర ఆశ్రయం 5 రోజుల వరకు, పోలీసు సహకారం 247 అందుబాటులో ఉన్న 181 మహిళా హెల్ప్‌లైన్ సేవల గురించి సమగ్రమైన వివరణ ఇచ్చారు. అలాగే మహిళలు ఎదుర్కొనే హింస పరిస్థితుల్లో తక్షణమే ఫిర్యాదు చేసే విధానం, మహిళల హక్కులు గురించి తెలియజేశారు. మహిళలకు ఏదైనా ఆపదలు ఎదురైనా వెంటనే 181 నంబరుకు కాల్ చేసి సహాయం పొందవచ్చని స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ పట్టణ మిషన్ కోఆర్డినేటర్ కె. శ్రీకర్ హరినాథ్, ఏడిఎంసీ వెంకటేశ్వర్లు, సీఓఎస్ ఎండీ నిజాముద్దీన్, తిమ్మన్న, మహాలక్ష్మి టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

**మాగనూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 30న బసవ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అయితే బసవ జయంతి రోజున ఎక్కువగా వివాహాలు జరుగుతాయని, ఇదే సమయంలో బాల్యవివాహాలు జరిగే అవకాశం కూడా ఉందని, బాల్య వివాహాలు జరగకుండా అధికారులు నిఘా పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ నెల 30న ఎక్కడైనా బాల్య వివాహం చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే హెల్ప్ లైన్ 1098కి కాల్ చేయాలని ఆయన ప్రజలను కోరారు.

## ప్రమాదవశాస్తూ వరి కోత మిషన్

## తలకు తగిలి మాజీ ఉప సర్పంచ్ భీమ్ రెడ్డి మృతి

**గండీడ్,ఏప్రిల్28 ప్రభాతవార్త :** ప్రమాదవశాస్తూ వరి కోత మిషన్ తలకు తగిలి మాజీ ఉపసర్పంచ్ మృతి చెందిన సంఘటన గండీడ్ మండలం బల్సూర్ గొండ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. మహ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గండీడ్ మండలం బల్సూర్ గోండ గ్రామానికి చెందిన ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లేపల్లి భీమ్ రెడ్డి (51) తనకు సంబంధించిన వరి కోత మిషన్ గ్రామంలోని మల్లెపల్లి కృష్ణారెడ్డి పొలంలో సోమవారం ఉదయం వరి కోత మిషన్ నడుస్తుండగా ప్రమాదవశాస్తూ భీమ్ రెడ్డి తలకు మిషన్ బలంగా తగిలింది. దీంతో గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కోస్గి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. భార్య తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## కవులు సామాజిక చైతన్యపు రచనలు చేయాలి

**వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కవులు సమాజాన్ని చైతన్య పరిచే రచనలు చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తికి చెందిన ప్రముఖ పద్య కవి ఆకుల శివరాజలింగం రచించిన కొన్ని పుస్తకాలు జిల్లా ఎస్పీ చదివి పరవశించి ఆనందంతో కవిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాహిత్యం సమాజ హితాన్ని కోరుతుంది కాబట్టి కవులు సమాజాన్ని చైతన్య పరిచే రచనలు చేయాలని కోరారు.



కవి శివరాజా లింగంను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ

ఆకుల శివరాజలింగం దాదాపు మూడు న్నర దశాబ్దాలపాటు హిందీ భాషోపాధ్యాయులుగా పనిచేశారని తన విశ్రాంత సమయంలో అటు విద్యార్థులకు ఉపయోగపడే రచనలే గాక తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో చక్కటి రచనలు చేశారని కొనియాడారు. సంగీతంలోను మంచి ప్రవేశమున్న ఆయన పలు భజన కీర్తనలు,హరికథలు రాసి తెలంగాణ వాగ్గేయకారుడుగా బెంగుళూరు తెలుగు సంఘం వారిచే అవార్డ్‌ను అందుకున్నారని తెలిపారు. ఆకుల శివరాజలింగంను స్ఫూర్తిగా తీసుకొని వర్తమాన కవులు రచనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఉమామహేశ్వర భజన మండలి సభ్యులు, టి, వెంకట్ రాములు, వై, నగేష్ యాదవ్, నరేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు ఎప్పటికప్పుడే పరిష్కరించాలి

**ప్రజావాణికి 86 ఫిర్యాదులు**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదుల ను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌కు అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయముఖ ద్వారా ప్రారంభోత్సవానికి

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

**వెల్దండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో గుండాల అంబరామలింగేశ్వర స్వామి ఆలయ ముఖ ద్వార ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఆలయ అర్చకులు, దాతలు కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, దాతలు మాట్లాడుతూ ఈనెల 30న ఆలయ ముఖద్వారా



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

ప్రవేశ ప్రారంభోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హజరై ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, తహసిల్దార్ కార్తీక్‌కుమార్, నాయకులు పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, ఎర్ర శ్రీను ముదిరాజ్, పుల్లయ్యతో తదితరులు ఉన్నారు.

# భూ భారతితో ప్రతీ రైతుకు భరోసా..

### రైతులు కొత్త చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మాగనూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలులోకి తీసుకువచ్చిన భూ భారతి చట్టం ద్వారా ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించబడుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. రైతుల మేలు కోసమే ధరణి స్థానంలో సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని, రైతులందరూ చట్టంపై అవగాహన పెంచుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని వారు సూచించారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండల కేంద్రం లో గల రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు కలెక్టర్ ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి లో ఉన్న అనేక లోటు పాట్లు, అస్పష్టత గల మ్యాడుల్స్ వల్ల రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కానీ భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవసరం లేదని తెలిపారు. కింది స్థాయి అధికారుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పై స్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. ధరణి లో సాదా బైనామా ల పరిష్కారానికి ప్రొవిజన్ లేకపోయిందని, కానీ కొత్త చట్టం లో సాదా బైనామాలకు కూడా పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అంతేకాక భూ భారతిలో ప్రతి సంవత్సరం రికార్డులను అప్డేట్ చేయడమే కాకుండా, భద్రపరచడం జరుగుతుందన్నారు. అధికారులు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అలాగే రైతులు సైతం భూ భారతి చట్టం అమలులో అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రైతుకు తన జీవితంలో తనకు తెలియకుండా



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి

ముడిపడిన అంశము తన భూమి అని, ఆ భూమి ఎంత ఉందో తెలిపేది పాసు బుక్ అని గతంలో ఆ పాస్ బుక్ కి రైతుకి మధ్య బంధాన్ని తెంచేసి ఆ దరిద్రానికి పార్ట్ బి. అని పేరు పెట్టి ఎందరో రైతుల ఉసురు పోసుకున్నారనీ గత ప్రభుత్వాన్ని విమర్శించారు. గతంలో ఎవరైనా రైతులు గత పాలకులకు అడ్డుపడితే వారి భూములను ధరణి పార్ట్ బి లో పెట్టించి వారి భూములను అడ్డీకి పావు సెరులా కొట్టేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయనీ ఆరోపించారు. పీసీసీ అధ్యక్షులుగా ఉన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు పాదయాత్ర చేస్తున్న సమయంలో భూ సమస్యల గురించే రైతులు ఎక్కువ వినతులు ఇవ్వడంతో రైతుల భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని రూపొందించారని ఆయన తెలిపారు. ఒక్కప్పుడు రైతులే తహాసిల్దార్ వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ ఇప్పుడు తహాసిల్దార్, మిగతా రెవెన్యూ అధికారులే రైతుల వద్దకే వచ్చి సమస్యలపై దరఖాస్తులు తీసుకుంటారని ఆయన తెలిపారు. ఏదో సమస్యల దరఖాస్తులు తీసుకుని తర్వాత చేద్దాం, చూద్దాం అని అధికారులు దాట వేయటానికి ఈ చట్టంలో ఆస్కారమే లేదని, 30 రోజుల్లోపు సమస్యకు పరిష్కారం చూపకపోతే పోర్టల్ లోనే సమస్య కు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. చదువుకున్న యువత తమ తమ గ్రామాలలో రచ్చబండ వద్ద రైతులను కూర్చోబెట్టుకుని వారికి కొత్త చట్టం గురించి క్లుప్తంగా వివరించి చెప్పాలని ఎమ్మెల్యే కోరారు. ధరణి భూతాన్ని బంగాళాఖాతంలో కలిపి కొత్త భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కార్యక్రమంలో శిక్షణా కలెక్టర్ ప్రణయ్ కుమార్,మాగనూర్ మండల తహా సిల్దార్లు ఎంపీడీవోలు సురేష్, జానయ్య, రహమతుద్దీన్, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం అమలు గొప్ప చారిత్రాత్మక నిర్ణయం

**వనపర్తి జిల్లా కలెక్టర్, ఆదర్శ్ సురభి.. భూభారతి చట్టం సదస్సుకు ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి**

**అమరచింత ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం చారిత్రాత్మక నిర్ణయమని వనపర్తి జిల్లా కలెక్టర్, ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం అమరచింత మండలంలోని నాగల్ కడుమూర్ గ్రామ రైతు వేదికలో 2025 చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు కు మక్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్ కోసమే భూభారతి చట్టం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రైతుల కోసం తీసుకొచ్చిన ధరణి వల్ల రైతుల సమస్యలు





రైతు వేదికలో మాట్లాడుతున్న మక్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి

పరిష్కారం కాకపోవడం వల్ల రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చుట్టూ తిరిగిన సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన అన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజు గౌడ్, డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్, తహశీల్దార్, రవికుమార్, ఎంపీడీఓ చెన్నమ్మ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. ఫోటోరైటప్ : 28గద్వాల అమరచింత మండలంలోని నాగల్ కడుమూరు రైతు వేదికలో మాట్లాడుతున్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

## తాను మరణించి... ఆరుగురికి ప్రాణం పోసి..!

**అవయవ దానంతో పలువురికి ఆదర్శంగా నిలిచిన మహిళ**

**మానవపాడు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** ఓ మహిళ చనిపోతూ ఆరుగురికి ప్రాణదానం చేసింది. ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం బొంకూరు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... ఉండవల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన నర్సు బాయి అనే మహిళ ఆదివారం ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలపాలైంది. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆమె తలకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ... బ్రెయిన్ డెడ్‌కు గురై చనిపోయింది. అవయవ దానం గురించి అక్కడి వైద్యులు ఆమె కుటుంబ సభ్యులకు వివరించి చెప్పారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు అవయవ దానం కొరకు అంగీకరించారు. నర్సు బాయి నుంచి ప్రధాన అవయవాలు తీసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మృతి చెందిన మహిళకు కర్నూల్‌లోని కిమ్స్ హాస్పిటల్ పెద్ద సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. నర్సుబాయి అవయవాలను ఆపదలో ఉన్న ఆరుగురికి దానం చేసి ప్రాణాలు కాపాడుతామని వైద్యులు తెలిపారు.



నర్సు బాయి (ఫైల్)

**ఘన నివాళులు....** అవయవదానం చేసి పలువురికి ఆదర్శప్రాయంగా నిలిచిన నర్సు బాయి అంతిమయాత్ర బొంకూరు గ్రామంలో గ్రామస్తుల మధ్య సాగింది. ఆమెకు గ్రామస్తులు,పలువురు రాజకీయ ప్రముఖులు ఘన నివాళులు అర్పించారు.

## భూ భారతి చట్టంతో రైతుల సమస్యల పరిష్కారం

**బిజినేపల్లి,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై ఆర్డీవో సురేష్,తాసిల్దార్ శ్రీరాములు కలిసి నూతన భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు.అదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి తోడ్పడతాయన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ కీలకంగా మారనున్నట్లు చెప్పారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అమరేందర్

అన్యాయం జరిగితే ఆర్డీవో, కలెక్టర్, సీసీఎల్ ఏస్థాయిల్లోనూ అప్పిలు చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో ఉందన్నారు. ఆర్ ఆర్ అప్డేషన్, మ్యుటేషన్ వంటి సేవలు భూ భారతిలో సులభంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఆర్డిఓ సురేష్ మాట్లాడుతూ హద్దుల గొడవలు,రీసర్వే,కొనుగోలు,పాలు పంపకాలు,దాన దస్తావేజులు,విరాసత్,పట్టా మార్పిడికి కావాల్సిన పత్రాలు జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని పేర్కొన్నారు.సాదా బైనామా, ఆర్ఎస్ఆర్, మిస్సింగ్ సర్వే నంబర్, భూవిస్తీర్ణం హెచ్చు తగ్గులు తదితర సమస్యల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఏడాది కాలంగా సుదీర్ఘంగా శ్రమించి కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. తహసీల్దార్ శ్రీరాములు మాట్లాడుతూ భూభారతి చట్టం రావడం వల్ల రైతుల సమస్యలు పరిష్కారం త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల భూ సమస్యలను తెలుసుకున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు రైతు సమస్యలను అదనపు కలెక్టర్ స్వయంగా తెలుసుకుని పరిష్కార మార్గాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రవికుమార్ ఎంపీడీవో కథలప్ప వ్యవసాయ అధికారి నీతి రెడ్డి డాక్టర్ శివకుమార్ ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు రెవెన్యూ సిబ్బంది ఆశా అంగన్వాడి కార్యకర్తలు రేషన్ డీలర్లు ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## సొసైటీ, బ్యాంక్ అవగాహన లోపం

**అవినీతికి తావు లేకుండా సొసైటీ పనిచేస్తుంది : డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి**

**ఉప్పునుంతల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో ఓటిసి లో ఎలాంటి అవకతవకలు లేకుండా రికవరీ చేయడం జరిగిందని, కొంత బ్యాంకు, సొసైటీ అవగాహన లోపంతో పదిమంది రైతులతో అదనంగా వసూలు చేసిన వెంటనే బ్యాంకు వారు సొసైటీ వారిని వివరణ అడగడం జరిగిందని డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మార్చి నెలలో ఓటీసీ లో పది మంది రైతుల నుంచి 12 లక్షల వంకు అదనంగా వసూలు చేయడం జరిగిందని, వెను వెంటనే రైతులకు తిరిగి చెల్లించడం జరిగిందని, వారికి సమాచారం అందించడంలో కొంత జాప్యం జరిగిన వాస్తవమని, ఆరోపణలు చేసినంత అక్రమాలు జరగలేదని ఆయన వివరించారు. ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం స్వల్పకాలిక, దీర్ఘకాలిక, ఇతరత్రా రుణాలపై రికవరీ ఉమ్మడి జిల్లాలో ముందంజలో ఉందని, సిబ్బంది గానీ, సొసైటీ గాని అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడని కి ఎలాంటి అవకాశం లేదని ఆయన అన్నారు. రుణాలు పొంది కుటుంబ సభ్యులతో సహా ఎవరు బాధ్యులు లేకపోవడంతో మండలంలోని 46 మంది రైతులను సొసైటీ ద్వారా రుణాల పొంది తిరిగి చెల్లించడానికి ఎలాంటి రికార్డు లేని వారిని శాశ్వతంగా రద్దుచేసి, అట్టి రైతుల అప్పును సొసైటీ భరించిందని వివరించారు. ఉమ్మడి జిల్లాలో గతంలో 23 సొసైటీలో నాబార్డు నుంచి రుణాలు పొందేందుకు అర్హత ఉండగా, ప్రస్తుతం 39 సంఘాలు అర్హత వచ్చిందని దినదినాభివృద్ధి చెందడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఓటీసీ లో అపరాధ వడ్డీ నీ తీసివేయడానికి ఈ అవకాశాన్ని కల్పించడం జరిగిందని, ఓటిసిలో అదనంగా వసూలు చేసిన డబ్బును రైతులకు అందించిన 15రోజుల తర్వాత తమదృష్టికి రావడం జరిగిందని చైర్మన్ పేర్కొన్నారు.2013లో నష్టంలో ఉన్న సొసైటీ నేడు లాభాల



మాట్లాడుతున్న డిసిసిబి చైర్మన్

బాటలో ఉండడంతో కొంతమంది కావాలని వ్యక్తిగత ఉద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి ఆరోపణలు నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధమని డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు ఖండించారు. గతంలో పెద్దాపూర్, వెల్టూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో వివిధ రకాల రుణాలు పొందిన రైతుల రికార్డులు లేకపోవడం, భద్రపరచకపోవడం తో పాటు రుణాలు తీసుకున్న కుటుంబ సభ్యులు కూడా లేకపోవడంతో వారి వద్ద నుంచి రికవరీ చేయలేని పరిస్థితిలో ఉప్పునుంతల సహకార బ్యాంకు నష్టం భరించి సంఘ సభ్యుల తీర్మారం మేరకు 46 మంది రైతులను సభ్యత్వం రద్దు చేయడం జరిగింది అని చైర్మన్ భూపాల్ రావు వివరించారు. 2013లో 2.50 కోట్ల బంగారు పై రుణాలు ఇచ్చేవారని, ప్రస్తుతం 9.50 కోట్ల రుణాలను అందిస్తున్నామని వివరించారు. విలేకరుల సమావేశంలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డిసిసిబి సీఈఓ పురుషోత్తం రావు, అచ్చంపేట బ్రాంచ్ మేనేజర్ రవికుమార్, ఉప్పునుంతల సింగిల్ విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపాల్ రావు, సంఘ సిఇఓ కొత్త రవీందర్ రావులు పాల్గొన్నారు.

## ధన్వాడలో అంజన్నకు

## పెరుగుతున్న యువకుల మద్దతు

**ధన్వాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని అధికారులకు వినతులు పెండింగ్ బిల్లుల పోరాటంలో సంపూర్ణ మద్దతు ఇస్తామంటూ అభయమిస్తున్న ప్రజలు ధన్వాడలో ఏ గల్లిలో చూసిన ఏ వార్డులో చూసినా అంజన్న చేసిన అభివృద్ధి పనులే లక్షల రూపాయలు పెట్టి అభివృద్ధి పనులు చేపట్టారు. పనులు పూర్తి చేసి కూడా ఇప్పటికీ రెండేళ్లు గడిచిపోయాయి. కానీ చేసిన పనులకు బిల్లులు రాలేదు దీంతో అంజన్న చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరు చేయాలని యువకులు సైతం ముందుకు వచ్చి అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్నారు. లక్షల రూపాయలు పెట్టి అభివృద్ధి పనులు అయితే చేశారు ప్రభుత్వం వెంటనే బిల్లులు మంజూరు చేయాలని పార్టీలకతీతంగా యువకులు ప్రజలు మద్దతునిస్తూ అధికారులకు వినతి పత్రాలు అందిస్తున్నారు. మొన్న అపస్‌పల్లి వీధికి చెందిన యువకులు సంద రవి. భరత్ సంద, శ్రీనివాసులు గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. అందులో భాగంగానే సోమవారం పలువురు యువకులు అంజన్నకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీ ఈవో వెంకటేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందించారు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు కలిసి వినతి పత్రం అందించారు.లంకల గోవర్ధన్ గౌడ్, ఎర్రగడ్డ పల్లి కథలప్ప, రాంబాబు, రాజ వర్ధన్ గౌడ్, మురళి, భాస్కర్, బాలకృష్ణలు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు. ఇలా యువకులు అంజన్నకు పెండింగ్ బిల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. పెండింగ్ బిల్లుల పోరాటంలో అంజన్న చేసే పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తామంటూ యువకులు అభయమిస్తున్నారు.

### ధాన్యం కొనుగోళ్లపై ఫిర్యాదులకు

## కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** యాసంగి 2024, 25 సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యల పై జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. వరిధాన్యం కొనుగోలుకు సంబంధించి సమస్యలు ఉంటే కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నెంబర్ 7995050811 కు ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ ఈ ప్రకటనలో తెలిపారు. పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## గోశాలకు గోవుల తరలింపు



**చిన్న చింతకుంట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి పుణ్యక్షేత్రానికి తరలివచ్చే భక్తజనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కుల రూపేనా శ్రీ కురుమన్న స్వామికి సమర్పించే గోవులను సోమవారం దేవస్థాన అధికారులు హన్వాడ మండలం చిన్నదర్పల్లిలోని శ్రీ లక్ష్మి గోశాలకు 8 గోవులను తరలించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారి శివానంద చారి, పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, అర్చకులు కృష్ణయ్య, గోశాల కాపరి నాగరాజుతో పాటు తదితరులు ఉన్నారు.

## లతీపూర్ కట్ట మైసమ్మ

## వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ఉప్పునుంతల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మండలంలోని లత్తీపూర్ గ్రామ శివారులోని కట్టమైసమ్మ దేవాలయం పక్కన 40 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. అతని శరీరంపై స్కై బ్లూ కలర్ షర్టు, బూడిద రంగు పాయింటు ఉందని, ఎడమ చేయి పై పచ్చబొట్టు ఉందని వివరించారు. పచ్చబొట్టు గుర్తుపడలేకుండా ఉందని శవం ఎవరైనా గుర్తుపట్టినచో వెంటనే పిఎస్ ఉప్పునుంతలకు 8712657738,9603124 603,949 1486 313 నెంబర్లకు ఫోన్ చేయాలని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు

## నూతన భవనంలోకి ఎస్బిఐ బ్యాంక్

**వెల్దండ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని పాత టీవీ టవర్‌లోని నూతన భవనంలోకి ఎస్‌బీఐ బ్యాంకును మార్చడం జరిగిందని బ్యాంకు మేనేజర్ దేవేందర్ పవర్ తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు ప్రజలకు పని దినాలలో ఎస్‌బీఐ సేవలను నిరంతరంగా అందిస్తామని, బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని, నూతన భవనంలో సోమవారం నుండి విధులు నిర్వహిస్తున్నామన్నారు. ఖాతాదారులు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు.

# భూ వివాదాలకు శాశ్వత పరిష్కారంగా భూ భారతి చట్టం

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

◆ వడ్డేపల్లి ,రాజోలిలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు



భూభారతి చట్టం అవగాహన సదకు హాజరైన ప్రజలు





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**మానవపాడు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారంగా భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. సోమవారం వడ్డేపల్లి,రాజోలి మండలాలలో భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ధరణి చట్టంలో ఎదురైన సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతి రైతుకు ఆధార్‌కార్డు వంటి భూధార్‌కార్డు ఇవ్వనుందని, దీనివల్ల భూములకు సంబంధించిన అన్ని రికార్డులు సులభంగా పొందగలుగుతారని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా అసైన్డ్ భూముల రెగ్యులరైజేషన్, సాదా బైనామాల సమస్యలు, సరిహద్దు వివాదాలు, మ్యూటేషన్, రిజిస్ట్రేషన్ వంటి అంశాలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని అన్నారు.రైతుల సర్వే సమస్యలను పరిష్కరించేందుకు లైసెన్స్డ్ సర్వేయర్లను నియమించనుందని, దీనిద్వారా భూములకు సంబంధించిన వివాదాలను సర్వే చేసి, మ్యాపులతో పట్టా పాస్ పుస్తకంలో చేర్చుకోవడానికి అవకాశముందని తెలిపారు. రిజిస్ట్రేషన్,గిఫ్ట్ డీడ్, పార్టిషన్, మ్యుటేషన్,ల్యాండ్ ఎక్స్ఛేంజ్, వారసత్వం వంటి చిన్న సమస్యలు తహసీల్దార్ స్థాయిలో పూర్తవుతాయని తెలిపారు. ఓఆర్‌సి, ఇనామ్, అసైన్మెంట్, సీలింగ్ ల్యాండ్, లోక్ అదాలత్ తదితర భూ సమస్యలు ఆర్డీఓ స్థాయిలో పరిష్కరించబడతాయని తెలిపారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో అప్పీల్ చేసే అవకాశం అందుబాటులో ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భూముల రికార్డులను సక్రమంగా నిర్వహించడానికి, వివాదాలను తగ్గించేందుకు ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించనుందని తెలిపారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని, నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలు అందించేందుకు చట్టంలో అధికారులపై బాధ్యత పెట్టడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల దరఖాస్తులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు భూ భారతి చట్టం ద్వారా లభించే అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని సూచించారు.అనంతరం పలువురు రైతులు అడిగిన సందేహాలను, అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, తహసిల్దార్ వీరభద్రప్ప, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనువాసులు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప, వడ్డేపల్లి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజప్ప, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలి

◆ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ పిలుపు



నామినేషన్లు వేసీన టీయూడబ్ల్యూజే ఐజేయు ప్యానల్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్‌కు నిర్వహిస్తున్న ఎన్నికల్లో టియుడబ్ల్యుజె ఐజెయు ప్యానల్ సభ్యులంతా సమిష్టిగా కృషిచేసి ఘన విజయం సాధించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ ఆకాంక్షించారు. ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్లకు చివరి రోజు సోమవారం ఐజేయు ప్యానల్ సభ్యులంతా తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న మధు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి,ఐజెయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ సూచనలు మేరకు పానెల్‌ను సిద్ధం చేసి ఎన్నికల బరిలోకి దింపామని నిరంతరం వర్కింగ్ జర్నలిస్టుల కోసం ముందుండి పోరాటం చేసే ఐజేయూ సభ్యులంతా ప్రెస్ క్లబ్‌కు సంబంధించిన వాస్తవ విషయాలను సభ్యులకు వివరించటంతో పాటుఓటును అభ్యర్థించాలని ఆయన సూచించారు. ఐజెయు ప్యానల్ అధ్యక్షుడిగా ఎం.బాలకృష్ణ (వి6 ఉమ్మడిజిల్లా బ్యూరో), ప్రధాన కార్యదర్శిగా సతీష్ కుమార్‌రెడ్డి (వార్త బ్యూరో) ,కోశాధికారిగా పవన్ కుమార్‌రెడ్డి (ఇండిపెండెంట్ జర్నలిస్ట్) బరిలో ఉండగా, ఉపాధ్యక్షులుగా ఐలమోని శేఖర్, చంద్రశేఖర్‌గౌడ్, అలా సందీప్‌రెడ్డిలు బరిలో ఉండగా సంయుక్త కార్యదర్శులుగా కరణం భాస్కర్ రావు (వేకువ సమయం), జిల్లెల రఘు (విజయ్ క్రాంతి), రవీందర్‌గౌడ్ (సిటీ ఇండియా) పోటీలో ఉన్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా శ్రీనివాస్ (వి6), రంజిత్ కుమార్ గౌడ్ (వార్త డెస్క్ జర్నలిస్ట్), శ్రీనివాస్ (జనంసాక్షి) సుదర్శన్ (డాట్ నైన్ న్యూస్)లు ఎన్నికల బరిలో ఉన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులంతా సమిష్టిగా కృషి చేస్తూ ఐజెయు పానెల్ ఘన విజయానికి కృషి చేయాలని అధ్యక్షుడిగా బరిలో ఉన్న బాలకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐజెయు నాయకులు దండు దత్తేందర్ ప్రజతంత్ర బ్యూరో, ఎంఏ ముజీబ్, జెమిని శేఖర్, తేజ వెంకటేష్, అహ్మద్‌పాషా, కేపి విజయరాజు, ఇతర సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, ఏప్రిల్ 28 ప్రభాత వార్త:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్‌లో వ్యవసాయ, కో ఆపరేటివ్, సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులతో ధాన్యం తరలింపుపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వడ్లు ఎన్ని, మిల్లులకు, గోదాములకు తరలించింది ఎన్ని, ఇంకా కొనుగోలు కేంద్రాల్లో లోడింగ్ కావాల్సినవి ఎన్ని అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు పడుతున్నందున రైతులు ఇబ్బందులు పడకుండా రవాణా కాంట్రాక్టర్లు ఎప్పటికప్పుడు లారీలు పంపించాలని అలసత్వం చేసే కాంట్రాక్టర్ల అనుమతి రద్దు చేసి ఇతరులకు ఇవ్వాలని అదనపు కలెక్టర్ రెవెన్యూను ఆదేశించారు. గోపాల్ పేట, పెద్ద మందడి, పొల్కేపాడు కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తరలించేందుకు సిద్ధంగా ఉందనివడ్లు తరలించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మిల్లుకు, గోదాముకు సన్న వడ్లు,దొడ్డు వడ్లు 60:40 నిష్పత్తిలో పంపించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస మోలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి బి. రాణి, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయిజలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి



తహసీల్దార్‌కి విన్నవిస్తున్న అఖిలపక్ష నాయకులు

**అయిజ,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** గతంలో మంజూరైన గురుకుల పాఠశాలను పట్టణంలో ఏర్పాటు చేయాలని మండల అఖిలపక్ష నాయకులు సోమవారం తాసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల క్రితం గురుకుల విద్యాలయం ఐజ మండల కేంద్రానికి మంజూరి అయిందిని దాన్ని ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించారు. కానీ ఇక్కడ సరైన వసతులు లేదని నేపథంతో ఇక్కడి నుండి ఎర్రబెల్లి చౌరస్తాలో మార్చారన్నారు అక్కడ కూడా అరకొర వసతులతో ప్రైవేట్ బిల్డింగ్లో చాలీచాలని స్థలంలో విద్యా ర్థులు ఇబ్బంది పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు తిరిగి ఐజలో పెద్ద బిల్డింగ్ గురుకుల విద్యాలయం కోసం ఇస్తామని కలెక్టర్‌వద్ద గురుకుల అధికారుల వద్ద మీ వద్ద ప్రతిపా దించిన విషయం తమరికి తెలిసిందేననిన్నారు ఈ విషయమై ఎస్వీఎం బిల్డింగ్ యజమానితో, ఇటు అధికారులతో స్థానిక ప్రజాప్రతినిధులు గురుకుల విద్యాలయాన్ని ఐజకు మార్చమని ప్రతిపా దించారు. మీరు బాధ్యతతో ఇక్కడి ప్రజల కోరికను మన్నించి ఈ విద్యా సంవత్సరంలోగా ఐజకు రప్పించుటకు చర్యలు చేపట్టాలని తాసిల్దార్ కు విన్నవించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు చాకలి ఆంజనేయులు,నాగరదొడ్డి వెంకట రాములు, పీజీకే వెంకటేశ్వరరావు, దండోరా ఆంజనేయులు, ఎస్పి హనుమంతు, మెడికల్ తిరుమల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, గోపాలకృష్ణ, లక్ష్మణ గౌడ్, బలిగెర యేసురాజు, తూముకుంట కిష్టన్న, విజయ్, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా భూములకు శాశ్వత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి భాగం..

రక్షణ కవచంగా మారణం అని ఈ విషయంపై దేశంలోని మేధా వుల నుంచి సలహాలు తీసుకొని నూతన చట్టాన్ని రూపొందిం చడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మ కూర్ తహశీల్దార్ చాంద్ పాషా అధ్యక్షత వహించగా రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక విభాగం చైర్మన్ నాగరాజు గౌడ్ ,ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్ ,మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా ,మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తులసిరాజు యాదవ్ ,వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొగిలి గంగాధర్ గౌడ్ ,ఆత్మకూరు మండల నాయకులునల్లగొండ శ్రీనివాసులు, మహమూద్, మధు, మణివర్ధన్ రెడ్డి, వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఊపిరి ఆగేదాకా అచ్చంపేట అభివృద్ధి నా లక్ష్యం

- ముక్కోటి దేవతల ఆశీర్వాదంతో మీ ముందుకు వచ్చాను
- సీఎం రేవంత్‌రెడ్డి సహకారం మరువలేను
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** నా ఊపిరి ఆగే వరకు అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం, నన్ను నమ్ముకున్న ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కోలుకొని సోమవారం మొదటిసారిగా అచ్చంపేట నియోజకవర్గంలో అడుగుపెట్టిన ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు గజమాల పూలమాల శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఉమ్మడి పాలమూరు జిల్లాలో రికార్డ్ స్థాయిలో భారీ మెజార్టీతో గెలిపించిన అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా నా కోసం ఎదురుచూస్తూ అపూర్వ రీతిలో స్వాగతం పలికిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఎల్‌బిసి టన్నెలో 12 రోజులపాటు పరిక్షించిన తర్వాత కొంతమేర తన ఆరోగ్య పరిస్థితి పట్ల అనుమానం కలిగి వైద్య పరీక్షలు చేయించుకోవడంతో గుండెలో రెండు బ్లాకులకు ఆపరేషన్ నిర్వహించారని, ఆ ఆపరేషన్ విజయవంతమైందని ఆయన తెలిపారు. నల్లమల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీ మల్లు రవి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహా సహాయ సహకారాలు మరువలేనివని ఆయన గుర్తు చేసారు. ముక్కోటి దేవతలు, అల్లా, జీసెస్ కరుణాకటాక్షాలతో ఆరోగ్యంగా మీ ముందుకు వచ్చానని ఎమ్మెల్యే తెలిపారు. మా నాయకుడు ఆరోగ్యంగా ఉండాలని ప్రజల మధ్యకు రావాలని నాకోసం దేవాలయాలు, మసీదులు, చర్చిలో సర్వమత ప్రార్థనలు చేసి నన్ను బ్రతికించుకున్నారని ఆయన అన్నారు. భగవంతుని అనుగ్రహం, ప్రజల దీవెనలు అన్నిటికి మించి నా అచ్చంపేట ప్రజల అభిమానం ప్రేమానురాగాల మూలంగానే నేను ఆరోగ్యంగా మీ ముందుకు వచ్చానని అయన అన్నారు.మీరు నా పట్ల చూపిస్తున్న ప్రేమానురాగాలను గుర్తుపెట్టుకుని ఈ ప్రాంతం నల్లమల బిడ్డగా మీ అభిమాన నాయకుడిగా మీకందరికి అందుబాటులో ఉండి అచ్చంపేటను అభివృద్ధి పథంలోనడిపిస్తాననే మాట ఇస్తున్నాని అన్నారు. మీ వెంటే ఉంటా.... మీకోసం పనిచేస్తా... అచ్చంపేట సమగ్ర అభివృద్ధికి నా ప్రాణం ఉన్నంతవరకు కృషి చేస్తానన్నారు. ఇంకా లేవలేదు, రాలేదు వంశీకృష్ణ పని అయిపోయిందని ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలకు తగిన రీతిలో సమాధానం చెప్తానని హెచ్చరించారు. గతంలో 100 కిలోమీటర్ల వేగంతో పని చేసానని ఇప్పటినుంచి 120 కిలోమీటర్ల స్పీడుతో మీకోసం పని చేయడానికి ఎక్కడ కూడా వెనకాడనని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రాంత అభివృద్ధి బాగోగులు సంక్షేమం అన్నిటికీ మించి నన్ను నమ్ముకున్న నాయకులకు కార్యకర్తలకు తగిన రీతిలో న్యాయం చేస్తానని ఆయన గుర్తు చేశారు. మీరందరూ కష్టపడి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని,రాబోయే స్థానిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో మీ గెలుపు కోసం పనిచేస్తానన్నారు. ఏ పని ఆరంభించాలన్న ఉమామహేశ్వరుడిని దర్శించుకున్నతరవాత మొదలుపెడతానని, అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమా మహేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు



ఎమ్మెల్యే దంపతులను గజమాలతో సన్మానిస్తున్న వంగూరు మండల నాయకులు

**వంగూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** గత కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై కోలుకుని మొదటిసారిగా అచ్చంపేట నియోజకవర్గానికి వస్తున్న తరుణంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మార్గమధ్యలోని వంగూరు గేటు వద్దనున్న శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. అదే విధంగా హాజపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు హాజీపూర్ చౌరస్తాలో భారీ గజమాలతో స్వాగతం పలికి భారీ కాన్వాయ్‌తో శ్రీ ఉమామహేశ్వర దేవాలయ సన్నిధికి బయలుదేరారు. అనంతరం హాజీపూర్ చౌరస్తాలో నాయకులను కార్యకర్తలు అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. మీ అందరి ఆశీర్వాదంతోనే త్వరగా కోలుకొని నియోజకవర్గానికి మీతో కలిసి నడిచేందుకు వచ్చానని మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరించి ప్రజలందరికీ అందుబాటులో ఉండి వారికి సేవ చేసే విధంగా మీలో ఒకడిని కలిసి ఉంటానని ఆయన గుర్తు చేశారు. ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా పూలమాలతో సన్మానించారు. అదే విధంగా రంగాపూర్ దర్గాలో ఎమ్మెల్యే దంపతులు దట్టీలు సమర్పించి ప్రత్యేక ఫాతిహా కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, అచ్చంపేట యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి క్యామ మల్లయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాని, జైపాల్, వంగూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, శివశంకర్, చంద్రశేఖర్, గఫూర్, సలేశ్వరం, శేఖర్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.



రంగాపూర్ దర్గాకు దట్టీలను తీసుకెళ్తున్న ఎమ్మెల్యే దంపతులు

## డ్రగ్స్ గంజాయి మత్తుతో జీవితం నాశనం అవుతుంది

● మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ నిర్మూలన అందరి సామాజిక బాధ్యత ● వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



డ్రగ్స్ నిర్మూలన అవగాహన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్28 ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ వాడకాన్ని నిషేధిస్తూ డ్రగ్స్ నిర్మూలనలో బాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్‌ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుంది అని డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి అని అన్నారు. ప్రజలు డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద, దేశభవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుందని మంచి భవిష్యత్తును కోల్పోతారు. అదో వ్యసనంగా మారుతుందని తెలిపారు. వీటిని వినియోగించే వారికి సమాజంలో చెడ్డపేరు వస్తుంది అని అన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారన్నారు. ఇది మన దేశ యువశక్తిని నిర్వీర్యం చేస్తుంది అన్నారు.డ్రగ్స్ వినియోగం,రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము వీరిలో మార్పునకు కృషి చేస్తాము అని అన్నారు. వనపర్తి జిల్లాలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. అలాగే మత్తు పదార్థాలైన డ్రగ్స్‌గంజాయి నిర్మూలన కోసం సంయుక్తంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీరాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, డా. ఏ.శ్రీనివాసులు, వనపర్తి సీఐ, కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, అమర్, పాలకవర్గ సభ్యులు, అహమద్, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్, ఆర్. రాజేందర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్, మహేష్,రెడ్ క్రాస్ సభ్యులు, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అన్నదాతలకు అపార నష్టం

మొదటి పేజీ తరువాయి భాగం..

కావడం జరిగిందన్నారు. కావున ప్రభుత్వం మామిడి తోట రైతులను కూడా ఆదుకోవాలని వారికి అండగా నిలవాలని కోరారు. అదే విధంగా గద్వాల నియోజకవర్గం ఉరుములు, మెరుపులు అకాల వర్షం కారణంగా పలు గ్రామాలలో మూగ జీవాలు, ఆవులు బర్రెలు, ఎద్దులు మేకలు గొర్రెలు కూడా మరణించడం జరిగిందన్నారు. కావున ప్రభుత్వం వాటికి కూడా ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని కోరారు. ఎవరు కూడా అదే ఏర్పడొద్దండి ఆందోళన చెందవద్దండి ప్రభుత్వంతరఫున నష్టపోయిన వారికి నష్టపరిహారం వచ్చే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి, వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ప్రతి ఒక్క రైతును ఆదుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీజెడ్పిటిసి రాజశేఖర్‌మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,నాయకులు ఉరుకుందు, శేఖర్‌రెడ్డి, రాజేష్, చంద్రశేఖర్, డి.వై రామన్న, శేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, గోపి, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి

మొదటి పేజీ తరువాయి భాగం..

బాలానగర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో కూడా కబ్జా జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. అలాగే మండలంలో ఉన్న అన్ని రకాల భూ రికార్డులకు సంబంధించిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి పేరుతో అనేక అక్రమాలకు పాల్పడిందని, బీఆర్ఎస్ రాజకీయ నాయకులు రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి, ప్రభుత్వ భూములనుపట్టాలుగా మార్చారన్నారు.తమది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు ఎల్లప్పుడూ తమ ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. భూ భారతి చట్టంలో రైతులకు మేలు కలుగుతూ భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందిరాకుండా ఉంటుందన్నారు. రైతులు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ సంవత్సరాలుగా తిరగాల్సిన అవసరం లేదని,పట్టాదారుడు ఏదైనా భూసమస్యకు సంబంధించి దరఖాస్తు చేసుకుంటే తహసిల్దార్ నెల రోజుల్లోగా సమస్య పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు, ఆర్డీవో నవీన్, తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో అనిల్ కుమార్‌రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ లిఖితారెడ్డి,బాలానగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మల్ల అశ్విని రాజేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, ఓబీసీచైర్మన్ తిరుపతి, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హరిసింగ్, దత్తాత్రేయ,నందీశ్వర్, శ్రీనాథ్ నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా సమస్యలపై ఫిర్యాదు చేయండి

ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరించిన ఎస్పీ జానకి



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్28 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారి డి.జానకి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి అందిన 10 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ ప్రతి ఫిర్యాదును సంక్షిప్తంగా సమీక్షించి, సంబంధిత ఎస్ఐలు, సీఐలతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు భయపడకుండా, మధ్వతులు లేకుండా, స్వేచ్ఛగాపోలీసు సేవలను వినియోగించుకొని,తమ సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని కోరారు. జిల్లా పోలీసు శాఖ శాంతి భద్రతల పరిరక్షణను ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని ప్రజలకు మరింత సమీపమవాలని ప్రయత్నిస్తోందని,ప్రజలు పోలీసులపై పూర్తినమ్మకం ఉంచాలనీ తెలిపారు. అదేవిధంగా, అనుమానాస్పద వ్యక్తులు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలు, గంజాయి విక్రయం లేదా రవాణా వంటి ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూం నంబర్ 8712659360 కి లేదా 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

## మాదకద్రవ్యాలను నిరోధించాలి.. యాంటీ డ్రగ్స్ కమిటీలు పర్యవేక్షించాలి

◆ మహబూబ్‌నగర్ జిల్లా వైద్యశాఖ అధికారి కృష్ణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్28 ప్రభాతవార్త:** ప్రతి కళాశాలలో మాదక ద్రవ్యాల వాడకం నిరోధించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె.కృష్ణ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ యాంటీ డ్రగ్ కమిటీ ప్రతి కళాశాలలో విద్యార్థులను పర్యవేక్షించాలని, కళాశాలలో ఎవరైనా డ్రగ్స్, మత్తు పదార్థాల బారిన పడిన వారిని గుర్తించాలని, విద్యార్థులకు డ్రగ్స్ బారినపడకుండా వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు, కళాశాలల ప్రిన్సిపల్ లకు తెలిపారు. వారానికి రెండుకళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని చర్చించారు. ఎవరైనా మత్తు పదార్థాలకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1908కు సమాచారం అందించవచ్చని, వివరాలు అందించిన వారి వివరాలు సీక్రెట్ గా ఉంచబడుతుందని అన్నారు అనంతరం తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డి.ఎస్.పిబుచ్చయ్య,దీదిళితీడీఎస్పీ.వెంకట రమణారెడ్డి, డి.ఎస్.పి.వేంకటేశ్వర్లు, ఇన్చార్జి ఇంటర్మీడియట్ విద్య అధికారి రామలింగం,ప్రభుత్వ మెడికల్ కళాశాల డైరెక్టర్ డా.రాజ్‌కుమార్, జిల్లా వెల్ఫేర్ అధికారి జరీనా బేగం, కళాశాలల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అద్దె చెల్లించడం లేదని రాజాపూర్ తహసీల్దార్ కార్యాలయానికి తాళం

**రాజాపూర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** గత కొన్ని నెలలుగా రాజాపూర్ తహసిల్దార్ కార్యాలయం అద్దె చెల్లించడం లేదని సోమవారం ఇంటి యజమాని తహసిల్దార్ కార్యాలయానికి తాళం వేశారు. దీంతో మండల కేంద్రానికి చెందిన కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్ఐ శివానంద్ తహసిల్దార్ కార్యాల యానికి చేరుకుని ఇంటి యజమానితో మాట్లాడి డబ్బులు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్యాలయా నికి వేసిన తాళం తీశారు.



ఇంటి యజమానితో మాట్లాడుతున్న ఎస్సై శివానంద్

# రావుస్ విద్యార్థుల విజయ దుందుబి

◆ ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలలో మెరిసిన విద్య కుసుమాలు
◆ రావుస్ కళాశాల విద్యార్థులను ప్రశంసించిన రాజకీయ నాయకులు, వివిధ కుల సంఘల నాయకులు


విద్యార్థులను శాలువాతో సన్మానించిన కళాశాల యజమాన్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్28 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని రావుస్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారని కళాశాల యజమాన్యం ఇ.రామ్ కుమార్, ఏ శ్రీనివాలాస్, కే.శ్రీనివాస్, పి.అమరేందర్‌రెడ్డి, బి, రమేష్‌రెడ్డి, ప్రిన్సిపల్,యాజమాన్య సభ్యులు అధ్యాపక బృందం తెలిపారు. మొదటి సంవత్సరం ఐపీఈ, ఎంపీసీ, విభాగంలో, బి.సంతోష్ నాయుడు 468, ఎం.అక్షయ 467, రిమ్షా బేగం 467, ఎం ఆషిత శ్రీ,466, ఏ.రాకేష్ 466, ఐపిఈ, బైపీసీ, మొదటి సంవత్సరం. టి.రాధా 435, కె. దేవిక 435, బి. గోవిందమ్మ434, గీతాంజలి 433, మొదటి సంవత్సరం ఐపీఈ,సీఈసీ,లో ఎండి ఫరూఖ్ ఖాన్ 483, మొదటి సంవత్సరం ఐపీఈ, ఎంఈసీ,లో అయేషా బేగం 487, పి.కీర్తన, 484, ద్వితీయ సంవత్సరం, ఐపిఈ ఎంపీసీలో, సందడి మాధవి 994, కె. హర్షవర్ధన్, 991, బోధని గాయత్రి 990, ద్వితీయ సంవత్సరం ఐపిఈ, బైపీసీలో, వై.మనీషా, 990, ద్వితీయ సంవత్సరం ఐపిఈ, సిఈసి లో, మూలరాళ్ల రవి 929, ద్వితీయ సంవత్సరం ఐపిఈ,ఎంఈసీ,లో గుర్రాల నందిని 910, మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని కళాశాల యాజమాన్యం పేర్కొన్నారు. కళాశాలలో ఇనోవేటివ్ సైంటిఫిక్ టీచింగ్ అప్రోచ్ కార్యక్రమాలద్వారా విద్యార్థులు మంచి మార్కులుసాధించారన్నారు.ఇంతటి ఘనవిజయం సాధించినందుకు సహక రించిన విద్యార్థులకు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యజమాన్యం, వివిధ రాజకీ య నాయకులు, కుల సంఘం నాయకులు, పలువురు విద్యార్థులను శాలువాలతో సత్కరించి పలువురు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు అభినందనలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ సమన్వ యకర్త ఎల్,సతీష్, పట్టణ అధ్యక్షుడు చీర్ల, చందర్, మాజీ కౌన్సిలర్ వెంకటేష్,ఏర్పులరవి, కృష్ణబాబు,చంద్రమౌళి,తదితరులుపాల్గొని రావూస్‌కళాశాల విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

## రజతోత్సవ సభ విజయవంతంతో మొక్కులు తీర్చుకున్న జిల్లా బిఆర్ఎస్ నాయకులు



**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** తెలంగాణ అభివృద్ధికోసం మరోసారి కెసిఆర్ ను ఆశీర్వదించాలని కోరుకున్న గట్టు,వాకిటి కనివిని ఎరుగని స్థాయిలో ఉప్పెనల తరలి వచ్చి కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో విజయవంతం అయినందుకు జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, బృందం సమ్మక్క, సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా రామప్ప ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుసంప న్నం, సస్యశ్యామలం కావాలంటే తిరిగి కె.సి.ఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అందుకే లక్షలాదిగా ప్రజలు వచ్చి రజతో త్సవ సభను విజయవంతం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల విసిగివేశారని ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ బృందంలో గులాంఖాదర్ ఖాన్,నాగన్న యాదవ్,ఎర్రశ్రీను, పోతులపల్లి. రాజు, స్టార్ రహీమ్, సుగురు శ్రీనివాసులు, బండారు రఘు తదితరులు ఉన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న జిల్లా పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు మనోహర్ గౌడ్

**మక్తల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే నిలబెట్టుకోవాలని జిల్లా పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు మనోహర్ గౌడ్, మక్తల్ శాఖ అధ్యక్షుడు బి.గోపాలం డిమాండ్ చేశారు. సోమవారం మక్తల్ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జిల్లా పెన్షనర్స్ సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్స్‌కు రావలసిన 5 డిఏలు ఒకేసారి నగదు రూపంలో చెల్లించాలని,కొత్త పిఆర్సి వెంటనే అమలుపరచాలని, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్య సేవలు అందించాలన్నారు.అలాగే పెన్షనర్స్‌కు రావలసినఅన్ని బెనిఫిట్స్ వెంటనే ప్రభుత్వం చెల్లించాల న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సూర్య ప్రకాష్, భాస్కర్, సంతోష్, కోశాధికారి సిద్ధి లింగయ్య, సంజన్న, చందులాల్, జి.నాగప్ప, అరుణ, నరసయ్య, భాస్కర్ రెడ్డి, సురేందర్,కిష్టయ్యగౌడ్, జనార్ధన్,ఎస్.రాములు,నారాయణరెడ్డి, మల్లికార్జున్, బ్రహ్మానందం, నర్స మ్మ,రఘునాథ్‌రెడ్డి, సత్యనారాయణ,అనిత,సుజాత,విద్యావతి 200మంది సభ్యులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లు రద్దు చేస్తారా లేక గద్దె దిగుతారా..

**తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్**

**వనపర్తి క్రైమ్,ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను సవరణల పేరుతో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌ల రూపంలో తెచ్చిన చట్టం రద్దు చేస్తారా లేక గద్దె దిగుతారో తేల్చుకోవాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంసిఎచ్ ఆసుపత్రిలో పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ కార్మికులు 139 వ మేడే సనహాక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం మూడవసారి అధికారం లోకి వచ్చిన తర్వాత మరింత వేగవంతంగా పటిష్టమైన కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ యాజ మాన్యాలకు కార్పొరేట్ బహుళ జాతి గుత్త పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల సంక్షేమానికి సమాధి కడుతున్నారని ధ్వజమెత్తారు. మోడీ ఫాసిస్టు విధానాలను నిరూపిస్తూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు యావత్ కార్మిక వర్గం సిద్ధమవుతున్నదని అన్నారు. మే 1న నిర్వహించుకోబోయే ప్రపంచ కార్మిక దినోత్సవం 8 గంటల పని దినానికి ప్రతిక అని కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం 8గంటల దినాలను రద్దు చేస్తూ 12 గంటల పని విధానం మళ్లీ అమలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం కార్మిక వ్యతిరేక విధానాలను నిరీక్షిస్తూ రాజీలేని పోరాటాలకు సిద్ధం అవుతామని మేడే దినం నాడు ప్రతిన బూనుతామని అన్నారు. కార్మికుల అడ్డాలలో గ్రామ గ్రామాలలో కార్మికుల మేడే జెండాలను అరుణ పతాకాలను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యూనియన్ బ్రాంచ్ నేతలు గంధం శ్రీనివాస్, నరసింహరాజేష్ నరేందర్‌కుమార్ భరత్,అశోక్,బాను, మోహన్,మధు,కిషోర్, శ్రీహరి, ఇందిరా, లక్ష్మి,కవితరాణి, భాగ్యమ్మ,శివమ్మ, మహేశ్వరి, అనిత,లక్ష్మి, సుజాత, ప్రేమలత, పద్మ, ప్రమీల,భాగ్య తదితరులు పాల్గొన్నారు.



సన్నాహక సమావేశంలో పాల్గొన్న కార్మికులు

# సురక్ష పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం


మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు


హాజరైన వార్డు ప్రముఖులు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్28 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశా నుసారం, మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక 2టౌన్ పోలీసు స్టేషన్ పరిధి లోని న్యూ మోతినగర్ ప్రాంతంలో సామాజిక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సురక్ష పోలీసు కళాబృందం మహబూబ్‌నగర్ పోలీసులు నిర్వహించారు. కార్యక్రమం సోమవారంసాయంత్రం 5గం.లకు ప్రారంభ మైంది. కళాబృందం సభ్యులు ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు,


హాజరైన వార్డు మహిళలు, ప్రజలు

లైంగిక వేధింపులు, ప్రేమ పేరుతో వంచనలు, ఆన్లైన్ మోసాలు (సైబర్ నేరాలు), మత్తు పదార్థాల వాడకం, మాదక ద్రవ్యాల వినియోగం, జూదం (బెట్టింగులు) వంటి వివిధ సామాజిక రుగ్మతలు దురాచారాలపై అవగాహనకల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లుమాట్లాడుతూ ప్రజల్లో అవగాహన పెరిగినప్పుడు మాత్రమే సమాజాన్ని సురక్షితంగా నిలిపేందుకు సాధ్యమవుతుంది. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల వాడకాన్ని, జూదం, బాల్యవివాహాలను నిరోధించ డానికి ముందుకు రావాలన్నారు.సైబర్ నేరాలకు బలికాకుండా ఉండేం దుకు ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని మహిళలు, పిల్లలు సురక్షితంగా జీవించేందుకు అందరూ బాధ్యత వహించాలని చెప్పారు.ఈ సందర్భంగా ఐకాన్ నరేష్ న్యూమోతి నగర్‌లో సిసి కెమెరాల ఏర్పాటుకు రూ.1,60,000లు అందజేయను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఇజాజుద్దీన్, ఎస్ఐ విజయ్ కుమార్, పోలీసు కళాబృందం సభ్యులు, న్యూ మోతినగర్ కాలనీ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మహిళలు,విద్యార్థులు, ఉద్యోగులు, యువజన సంఘాలు, కుల, మత సంఘాల ప్రతినిధులు, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ భారతితో ప్రతి రైతుకు భద్రత

■ **మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**కృష్ణ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు లోకి తీసుకువచ్చిన భూ భారతి చట్టం ద్వారా ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించబడుతుందని కృష్ణ మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి అన్నారు. రైతుల మేలు కోసమే ధరణి స్థానంలో సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని, రైతులందరూ చట్టంపై అవగాహన పెంచుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని వారు ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి అన్నారు.భూభారతి చట్టంపై రైతులకు అవగా హన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణా, మండల గల రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సుకు కలెక్టర్ ఎమ్మె ల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ధరణిలో ఉన్న అనేక లోటు పాట్లు వల్ల రైతులు చాలా ఇబ్బందు లు ఎదుర్కొన్నారని, కానీ భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబం ధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవ సరం లేదని తెలిపారు. అంతేకాక భూ భారతిలో ప్రతి సంవత్సరం రికార్డులనుఅప్డేట్ చేయడమే కాకుండా, భద్రపరచడం జరుగుతుంద న్నారు. అధికారులు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అలాగే రైతులు సైతం భూ భారతి చట్టం అమలులో అధికారులకు పూర్తి సహ కారం అందించాలని కోరారు. మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులుగా ఉన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు పాదయాత్ర చేస్తున్న సమయంలో భూ సమస్యల గురించే రైతులు ఎక్కువ వినతులు ఇవ్వడంతోరైతుల భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని రూపొందించారని ఆయన తెలిపారు. ఒక్కప్పుడు రైతులే తహసీల్దార్ వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ ఇప్పుడు తహసీల్దార్, మిగతా రెవెన్యూ అధికారులే రైతుల వద్దకే వచ్చి సమస్యలపై దరఖాస్తులు తీసుకుంటారని ఆయన తెలిపారు. చదువుకున్న యువత తమ తమ గ్రామాలలో రచ్చబండ వద్ద రైతులను కూర్చోబెట్టుకుని వారికి కొత్త చట్టం గురించి క్లుప్తంగా వివరించి చెప్పాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ ఖలీల్, తహసీల్దార్ బి వెంకటేష్, ఎంపీడీవో జానయ్య,ఏవో సుదర్శన్‌గౌడ్,రెవెన్యూఅధికారులు,రైతులు పాల్గొన్నారు.

# మండల కమిటీ జాబితాను సిద్ధం చేయాలి

■ **జిల్లా బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రభారి చదువు రాజేందర్‌రెడ్డి**


మాట్లాడుతున్న జిల్లా బిజెపి సంస్థాగత ఎన్నికల ప్రభారి చదువు రాజేందర్ రెడ్డి

**వనపర్తి రూరల్, ఏప్రిల్28 ప్రభాతవార్త:** మే నెల 4వ తేదీలోపు మండల కమిటీ జాబితాను సిద్ధం చేసి జిల్లా పార్టీకి అందజేస్తే రాష్ట్ర కమి టీ ద్వారా మండల పదాధికారుల నియామకం జరగనున్నదని జిల్లా బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రభారి చదువు రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి.నారా యణ అధ్యక్షతన సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా సంస్థాగత ఎన్ని కల ఇంచార్జి చదువు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం మండల సంస్థాగత ఎన్నికల నిర్మాణంలో నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు, మండల ఇన్చార్జి, ఆ మండలంలోని జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటుచేసి ఇద్దరు ప్రధాన కార్య దర్శులు, నలుగురు ఉపాధ్యక్షులు, నలుగురు కార్యదర్శులు, ఒక కోశాధి కారి కలుపుకొని 11మంది మండల పదాధికారుల నియామకానికి ఐదు గురు మహిళలు అందులో ఒక ఎస్సీ,ఎస్టీలు ఉండాలని మిగతా 33 మంది సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఒక్క పదాధికారి పదవికి పోటీ పడే 6 మంది ఆశావహుల బయోడేటా సేకరించాలని ఈ ప్రక్రియను మే 4వ తేదీలోపు జాబితాను తయారుచేసి జిల్లా పార్టీకి అందజేస్తే రాష్ట్ర కమిటీ ద్వారా మండల పదాధికారుల నియామకం జరగనున్నదని పేర్కొన్నారు.ఈసమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సుబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కలరామన్‌గౌడ్, కోశాధికారి బాసెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, ఏ.సీతా రాములు, ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా అధికార ప్రతినిధి మణివర్ధన్ సాగర్, శ్రీనివాస్ గౌడ్,రాఘవేంద్రగౌడ్, ప్రవీణ్‌కుమార్,రాజశేఖర్‌గౌడ్, మండలాల అధ్య క్షులు సంద వెంకటేష్, ముప్పూరి చెన్నయ్య, బుచ్చిబాబు గౌడ్, క్రాంతి కుమార్, నాగరాజు,విష్ణువర్ధన్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

**తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్**



పెండింగ్ వేతనాలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కార్మికులు

**వనపర్తి క్రైమ్,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పరిధిలోని వైద్య విధాన పరిషత్ కింద పనిచేస్తున్న రేవల్లి, ఆత్మకూర్, ఖిల్లా ఘనపూర్, విప్పనగండ్ల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాలలోని పారిశుద్ధ్య సెక్యూ రిటీ పేషంట్ కేర్ సూపర్‌వైజర్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం నాలుగు నెలపెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కి పారిశుద్ధ్య కార్మికులు వినతి పత్రా న్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ కార్మికులకు ప్రభుత్వం ఎందుకు సక్రమంగా వేతనాలు అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిసారి ఏడు నుంచి తొమ్మిది నెలల వరకు ప్రభుత్వం వేతనాల బడ్జెట్ విడుదల చేయకుండా పెండింగ్లోఉంచడం చేతకార్మికులు సమ్మె నోటీసులు అంద జేసి ఆందోళనలు ఇస్తే తప్ప వేతనాలు అందే పరిస్థితి దాపురించడం బాధాకరమని అన్నారు. దీని అలుసగా తీసుకొని సంబంధిత ఏజెన్సీ కాంట్రాక్టర్లు కార్మికులకువేతనాలు చెల్లించకుండా అమానుషంగా వేధిం పులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికులు 15 రోజులపాటు ఆందోళనలు చేస్తే జులై నుండి డిసెంబర్ వరకు వేతన బడ్జెట్‌ను ఫిబ్రవరి నెలలో విడుదల చేసిందని మళ్లీ జనవరి నుంచి ఇప్పటివరకు వేతన బడ్జెట్‌విడుదల చేయకపోవడం చేత కార్మికుల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందు లకు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ప్రభుత్వ బడ్జెట్ తో సంబంధం లేకుండా ఏజెన్సీల ద్వారా ప్రతినెల 5వ తారీఖు లోపు జీతాలు సక్రమంగా అందే విధంగా అధికారులు చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే ఆందోళనలకు సిద్ధమవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు ఇందిరమ్మ,వెంకటమ్మ,ఆశబి, జహీరబి,లక్ష్మమ్మ,లక్ష్మి దేవమ్మ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 30న భూభారతి అవగాహన సదస్సు



**చిన్నచింతకుంట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 30న శ్రీ కురుమూర్తి స్వామి జాతర మైదానంలో నిర్వహించనున్నారు.ఈ అవగాహన సదస్సుకు సంబ ంధించిన స్థలాన్ని సోమవారం సాయంత్రం అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పరిశీలించారు.ఈ అవగాహన సదస్సుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరు కాను న్నట్లు ఆయన తెలిపారు.అవగాహన సదస్సు చిన్న చింతకుంట, కొత్తకోట మండలాలకు చెందిన రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. . ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో ఆర్డిఓ నవీన్ కుమార్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ ఎల్లన్న, మండల వ్యవసాయ శాఖ అధికారి రాజేష్ కన్నా, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికులు హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలి

**ఖిల్లాగణపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** కార్మికులు తమ హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా కోశాధికారి భాస్కర్‌తో కలిసి 139వ మేడే వాల్ పోస్టర్ కరపత్రా లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కార్మికుల సంక్షేమానికి బాటలు వేయాల్సిన కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాస్తే పుట్టగతులు ఉండమని హెచ్చరించారు బ్రిటిష్ కాలం నుండి కార్మిక సంఘం అనేక పోరాటాలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకున్నదని గుర్తు చేశారు నేడు కార్మిక వర్గం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని కనీస వేతనాలు నోచుకోకుండా వెట్టిచాకిరికి గురవు తున్నారని తీవ్ర శ్రమ దోపిడీకి ఆర్థిక పీడనకు లోనవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విధానాలతో లేబర్ శాఖ అధికారులు అధికారాలు కోల్పోయి లేబర్ కార్యాలయాలు దిష్టిబొమ్మలుగామారాయని మండి పడ్డారు ఆసుపత్రికార్మికులకు నాలుగు నెలల వేతనా లు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్య క్రమంలో ఆసుపత్రి కార్మికులు సిబ్బంది ఆర్ ఉదయ్ కుమార్ నాగయ్య భీమయ్య మునిందర్ సాయి కృష్ణ ప్రియాంక సంగీత రంగమ్మ స్వాతి పాల్గొన్నారు.

## గన్ని బ్యాగుల కోసం రాస్తారోకో


రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులు

**మక్తల్, ఏప్రిల్28 ప్రభాతవార్త:** ప్రస్తుత రబీ సీజన్‌కు సంబంధించి డిమాండ్‌కు అనుగుణంగా గన్ని బ్యాగులు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమ వారం మధ్యాహ్నం మక్తల్ పట్టణంలో రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా స్థానిక పిఏసి ఎస్ కార్యాలయం ఎదుట 167వ జాతీయ రహ దారిపై రైతులు రాస్తారోకో చేపట్టారు. రైతులకు లక్షల్లో గన్ని బ్యాగులు అవసరం అయితే అధికారులు మాత్రం కొద్దిపాటి గన్ని బ్యాగులు మాత్రమే పంపిణీ చేస్తున్నారని మాజీ ఎంపిటిసి జి.బలరాంరెడ్డి అన్నా రు. రైతులు దాదాపు గంట పాటు రహదారిపై బైఠా యించడంతో ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచి పోయాయి. మక్తల్ సీఐ రామ్ లాల్ రైతుల వద్దకు చేరుకొనిఅధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరింప చేస్తామనిహామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విర మించారు.కార్యక్రమంలో బెల్లంశ్రీనివాస్‌రెడ్డి, బండారి ఆనంద్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## శేఖర్ కుటుంబానికి అండగా ఉంటాం


మృతునికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**చిన్నంబావి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** మండల పరిధి లోని పెద్ద దగడ గ్రామానికి చెందిన పూసలపాటి శేఖర్ (42) ఆదివారం హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబం పెద్ద దిక్కును కోల్పో యింది. మృతునికి భార్య,కుమారుడు,కూతురు ఉన్నారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటాం అని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పూజారి చిన్న నరసింహ, పుష్పవతి వెంకటేష్‌లు అన్నారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటా మని, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అంత్యక్రి యల నిమిత్తం పంపించిన రూ. 10 వేల కుటుంబ సభ్యులకు అందజేశారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుం టామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల గోపాలకృష్ణ, పూజారి చిన్నపాడు, బొల్లు కురుమయ్య, బొల్లు నరసింహ,బొల్లు శ్రీనివాసులు, కోట్ల ఈశ్వరయ్య, పెరుమాల శ్రీనివాస్, వెంకటేష్, తిరుపతయ్య,రాజు,స్వాములు, సురేష్, పూసలపాటి బాలచంద్రయ్య, కురుమూర్తి, ఇండ్ల చంద్రశేఖర్, రోషన్న, వెంకటస్వామి, చిన్నబీచన్న, నారమ్మ, మద్దిలేటి, తలారి నరసింహ, పెరుమాల కురుమూర్తి, రామచందర్,గోవుల రాజు,శ్రీను పాల్గొన్నారు.

## 50 పడకల ఆసుపత్రి భవన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**ఆత్మకూర్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణ శివారులో నూతనంగా నిర్మించనున్న 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ స్థలాన్ని సోమవారం సాయంత్రం మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ తదితరులు సందర్శించి పరిశీలించారు ప్రస్తుతమున్నటువంటి ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను 50 ప్రకటన ఆసుపత్రి భవన నిర్మాణంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చిన నేపథ్యంలో త్వరలోనే భూమి పూజ నిర్వహించి 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని చేపట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు ఇప్పటికే ఆత్మకూరు మండల పరిధిలోని తిప్పడం పల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రైమరీ హెల్త్ సెంటర్ తో పాటుగా మున్సిపల్ కేంద్రంలో నిర్మించనున్న 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేసి ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు ఉన్నత వైద్యం అందించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీతా పారిశ్రామిక విభాగం చైర్మన్ నాగరాజు గౌడ్ ఆత్మకూరుమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా నియోజక వర్గ నాయకులు తులసిరాజు యాదవ్ మొగిలి గంగాధర్ గౌడ్ మహేష్ నాగేష్ దామోదర్ తదితరుల తో పాటుగా పలువురు నాయకులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.